# ఆకు ఆట

ఒక ఐదు ఆరుగురు మంది పిల్లలు గుంపుగా కూడి ఆడుకునే ఆట ఇది. ముందుగా పంటలు వేసుకుని దొంగను నిర్ణయిస్తారు. "ఆకు, పాకు, కరేపాకు, ఢాం, ఢూం, ఢుస్" అని పంటలు వేస్తూ ఒక్కో మాట ఒక్కో మనిషి మీద లెక్కిస్తూ , అలా చివరి మాట పడినవారు పండిపోయినట్టు లెఖ్ఖ అన్న మాట.

ఆడుకునే జిల్లాని బట్టి మారుగా "అగ్గిపెట్టి, గిగ్గిపెట్టి, కోడి, కొంగ, ఫిరంగి, పిల్ల, పీచు" అనో లేకపోతే "ఉడుం, తుడుం, తుటేల్, పటేల్, పాం, పరంగ్, రూట్, మాట్, చేట్, దెబ్బ" అనో అంటారు.

ఈ విధంగా అనేకసార్లు లెక్కించిన తరువాత పంటలో మిగిలిపోయిన వ్యక్తి దొంగ అన్న మాట. ఆ పిల్లాడిని ఫలాన చెట్టు ఆకు తెమ్మని అంటారు. వాడు అలా వెళ్ళగానే మిగిలిన వారంతా దాక్కుంటారు. ఆ పిల్లవాడు ఆకు తీసుకుని వచ్చాక , అలా దా క్కున్న వారిలో ఎవరిని అయినా ముట్టుకుంటే అతను దొంగ అవుతాడు అన్న మాట.

ఈ ఆట విశేషం ఏమిటి అంటే, పిల్లలకు అన్వేషణ అనే ఒక ముఖ్య నిపుణతని అలవరుస్తుంది. అలాగే దాక్కోవటం కూడా.

అదర్రా ఆకు ఆట కథ

Keywords: aaku aaTa, Aku Ata, pillala aaTalu, telugu lO pillala aaTa pATa, aaku pAku karEpAku, uDum tuDum tuDEl, karivEpAku, aggi peTTe giggi peTTe kODi konga



PDF created with pdfFactory trial version www.pdffactory.com